


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 4 ఫిబ్రవరి 2026 5 పేజీలు




### చదువును ఆయుధంగా మల్చుకుని

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - విద్యార్థి దశలో కష్టపడితే... జీవితమంతా సుఖ సంతోషాలే

### - బీసీ వసతి గృహ విద్యార్థులకు 'ప్రేరణ' కల్పించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే, జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. విద్యను ఆయుధంగా మల్చుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మంగళ వారం జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల మున్నూ రు కాపు కళ్యాణ మండపంలో ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్, విద్యార్థులకు పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశారు. ఉన్నత చదువు చదివి జీవితంలో స్థిరపడేందుకు పదవ తరగతి మొదటి మెట్టు అని అన్నారు. ఆరంభంలోనే తప్పట డుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బతీస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షల కు అన్ని విధాలా సంసిద్ధులు కావాలని సూచిం చారు. ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం వసతి గృహాల్లో అనేక వసతులు అందుబాటులోకి వచ్చా యని, ప్రభుత్వం (మిగతా 2లో)





### కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

### - ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళ వారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మోపాల్ మండలంకు చెందిన 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు. వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని గుర్తు చేశారు. బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాల ద్వారా పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న (మిగతా 2లో)



### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను

# పరిశీలించిన కలెక్టర్,సీ.పీ

**సూర్య ఇందూర్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య జిల్లా అధికారులతో కలిసి మంగళవారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని సీ.ఎం సభా స్థలిగా ఖరారు చేసిన నేపథ్యంలో కలెక్టర్ , సీ.పీ క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక తదితర వాటి ఏర్పా ట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్య మంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ముందస్తుగానే ఏర్పా ట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ (మిగతా 2లో)

### అవాంఛనీయ ఘటనలు జరగకుండా

# చర్యలు తీసుకోవాలి

### - ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి నామినేషన్స్ విడ్రాల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామి నేషన్ల ఉపసంహరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయా లని, నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ సంద ర్భంగా అభ్యర్థులు, వారి అనుచరులు గుంపులుగా చేరకుండా చర్యలు తీసుకోవా లని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే సహించ బోమని హెచ్చరించారు.నామినేషన్ల ఉపసంహరణ నుంచి ఎన్నికలు పూర్తయ్యేవరకు మద్యం పంపిణీ, డబ్బు ప్రలోభాలు, బెదిరింపులు వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని (మిగతా 2లో)





### పోలింగ్ విధులపై

# పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### - పీ.ఓల శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్, అబ్జర్వర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ లోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే మంగళవారం అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా అదనపు కలెక్టర్, అబ్జర్వర్లు పీ.ఓ, ఏ.పీ.ఓలకు కీలక సూచనలు చేశారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని (మిగతా 2లో)

సూర్య
www.suryaa.com
బుధవారం 4 ఫిబ్రవరి 2026

# చదువును ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

(మొదటి పేజి తరువాయి)

కూడా పేద విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపించి నందున చదువు పైనే దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వ్యాపకాల వైపు దృష్టి పెడితే విలువైన సమయాన్ని కోల్పోతారని అన్నారు. చదువు కష్టంగా అనిపించిన ప్రతీసారి తల్లితండ్రులు పడే కష్టాన్ని గుర్తు చేసుకుని మరింత కసి, పట్టుదలతో చదవాలని హితబోధ చేశారు. పాఠాలను బట్టీ పట్టకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే అది జీవితాంతం పనికి వస్తుందని ఉద్బోధించారు. ముఖ్యంగా బాలికలు మరింత పట్టుదలతో రాణించాలని, తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ బడుల్లో చదివే వారు ఏ విషయంలోనూ వెనుకబడి ఉండరని విద్యార్థుల్లో కలెక్టర్ ఆత్మవిశ్వాసం కల్పించారు. చక్కగా చదువుకుని అందరూ 10 గ్రేడ్ పాయింట్స్ సాధించాలని, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్నారు. పది పరీక్షల్లో ప్రతిభను చాటితే బిగ్ స్క్రీన్ పై టి.20 వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూసేలా ఏర్పాట్లు చేయిస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పరీక్షలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా కాకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని ఉపాధ్యాయులకు, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. చక్కటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునేందుకు వీలుగా అనువైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న, వసతి గృహాల నిర్వాహకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదరించండి ... అభివృద్ధి చేస్తా....

**సూర్య భీమ్‌గల్**



తనని ఆదరించి గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని బోధిరే లావణ్య అన్నారు. ఐదో వార్డు కౌన్సిలర్ గా మరో సారి అవకాశం ఇచ్చి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోదిరే లావణ్య అన్నారు. మంగళవారం ఐదో వార్డు లో ఆమెకి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బి.ఫాం అందజేశారు.కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. గత పది ఏండ్లుగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో వార్డు లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. మరో సారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తొమ్మిదో వార్డు సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న తనను గెలిపించడానికి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వార్డు లో మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, సీసీ రోడ్స్ నిర్మాణం చేస్తానని, యువత, మహిళల సంక్షేమం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నల్లూరి లింబాద్రి, శెవ్వ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు.

**సూర్య.బీర్కూర్**



ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పదవ తరగతి పాఠశాల విద్యార్థుల కొరకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అత్యధిక మార్కులు పొందినటువంటి విద్యార్థులకు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ తోడ్పాటు అందిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిభ కనబర చాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో నగదు పురస్కారానికి సంబం ధించిన ప్రతులను సర్పంచ్ ధర్మ తేజ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ పాకాల సతీష్, అడ్వైజర్స్ శశికాంత్, సాయిలు, శివ పాఠశాల ఉపాధ్యాయులు క్యాకయ్య తదితరులు ఉన్నారు.

## మహిళలపై సైబర్ బుల్లీయింగ్‌కు చెక్
## గాంధీభవన్‌లో రౌండ్‌టేబుల్ భేటీ

**సూర్య ఇందూర్**



మహిళలు ప్రజా రంగంలో ఎదుర్కొంటున్న సైబర్ బుల్లీయింగ్ సమస్యపై గాంధీభవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ స్టేట్ హెడ్ డా. కవితా రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రముఖ బాలల హక్కుల కార్యకర్త శాంతా సిన్హా, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజా రంగంలో మహిళలపై సైబర్ బుల్లీయింగ్' అంశంపై విస్తృతంగా చర్చించారు. డా. కవితా రెడ్డి మాట్లాడుతూ, మహిళలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచే హక్కును కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని అన్నారు. సైబర్ నేరాలపై చట్టాలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. సమావేశంలో మహిళల భద్రత, అవగాహన కార్యక్రమాలు, డిజిటల్ ప్లాట్‌ఫాంల బాధ్యత, ప్రభుత్వ పాత్రపై కీలక సూచనలు చేశారు. ఈ అంశంపై సమిష్టి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని నిర్ణయించారు.

## ఆరు గ్యారంటీలు హామీలకే పరిమితం : షకీల్

**సూర్య బోధన్**

బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ నిర్వహించిన మీడియా సమావేశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఉపయోగపడకుండా కేవలం హామీలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ సలహాదారు పీ.సుదర్శన్ రెడ్డి అవలంభిస్తున్న విధానం ప్రజా వ్యతిరేకమని, అధికార దుర్వినియోగానికి ఉదాహరణగా మారిందని అన్నారు. బీఆరఎస్ నుంచి వలస వెళ్లిన నాయకులను కాంగ్రెస్ అభ్యర్థులుగా నిలబెట్టడం వెనుక స్వార్థ రాజకీయాలు ఉన్నాయని ఆరోపించారు. బోధన్‌లో కాంగ్రెస్ నేతలు బీఆరఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి హానికరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అనుచరులతో కలిసి ఇసుక దందాను ప్రోత్సహిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డులకు బీఆరఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో పట్టణ ప్రజలు బీఆరఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి విజయం సాధింపజేయాలని షకీల్ అమీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా, పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, ప్రముఖులు, కౌన్సిలర్ పోటీ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత డయాబెటిక్ క్యాంప్ ఏర్పాటు.

**సూర్య.బీర్కూర్**




బీర్కూరు మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉచిత డయాబెటిక్ క్యాంపు ను ఏర్పాటు చేశారు. 25 మందికి పరీక్షలు చేయగా నలుగురికి షుగర్ నిర్ధారణ అయిందని వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం బీర్కూరు మండల ప్రజలకు కొరకు ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్, మారుతి పటేల్, మేకల సురేష్, లక్ష్మీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఉచిత పశు వైద్య కేంద్రం ఏర్పాటు.

**సూర్య.బీర్కూర్**

బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ తెలిపారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామంలోని పశువులకు వ్యాధులు వ్యాపిస్తున్నందున సమస్యలను తెలుసుకొని పశు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రైతులకు పశుపోషణ మరియు శుభ్రత గురించి, పశువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య విద్యాలయం వైద్యులు స్రవంతి, శ్రీనివాస్, సుష్మ, గ్రామ సర్పంచ్ సుధారాణి, ఉప సర్పంచ్ అజయ్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సంతోష్, లయన్స్ సభ్యులు కార్తీక్ పటేల్, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేన న్నారు. ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ముప్పాగంగా రెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని అన్నారు. పి.ఓలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలని సూచించారు. సమయ పాలన పక్కాగా పాటించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు స్లిప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 18 రకాల ఐడి కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు తీసుకురావచ్చని తెలిపారు. ఈ విషయమై విస్తృత స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. రిపోలింగ్ కు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తయ్యేలా జాగ్రత్తగా ఎన్నికలు జరపాలని సూచించారు. శిక్షణ తరగతులలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.అనంతరం పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను ఎన్నికల పరిశీలకులు సీహెచ్ సత్యనారాయణ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,.సీ.పీ

(మొదటి పేజి తరువాయి)

చింగ్తియాన్ మావీ, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ సర్దార్ సింగ్, ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

అధికారులకు సూచించారు. అలాగే, మున్సిపల్ ఎన్నికల్లో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా ఎన్నికల నిబంధనలను పాటించి శాంతియుతంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి రూరల్ సీఐ రామన్‌తో పాటు సంబంధిత ఎస్సైలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి మండల ంలోని మాల్తుమ్మెద గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్ అదే గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ లు ఇద్దరు కలిసి 10 వేల 232 రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు. అయ్యప్ప సేవాసమితి సభ్యులు గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సాయం చేసిన శివకుమార్, కిరణ్ కుమార్ లను ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్, గ్రామస్తులు దీపక్ రెడ్డి శివకుమార్ తదితరులు ఉన్నారు.

# నేత్రపర్వంగా రేణుక ఎల్లమ్మ మునిరాజుల కళ్యాణం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని ప్రసిద్ధ రేణుక దేవి ఆలయ 50వ వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ- మునిరాజుల కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. పట్టణ గౌడ సంఘ ఆధ్వర్యంలో ఉదయం నుండి ఆలయంలో ఉన్న దేవతలకు ప్రత్యేక పుష్పాలంకరణ, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడంతస్తుల బోనాన్ని సంఘ సభ్యులు డప్పు చప్పుల మధ్య ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం అమ్మవారి పుస్తే మట్టెలను పట్టణం లోని పురవీధుల గుండా ఊరేగింపుగా



తీసుకువచ్చి వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. కళ్యాణాన్ని తిలకించేందుకు మండలం నుండే కాకుండా వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు ఆలయానికి పోటెత్తారు. భక్తుల కోసం గౌడ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం బోనాల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘ సభ్యులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులలో విజ్ఞానాన్ని నింపేందుకే విహారయాత్రలు

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు విజ్ఞాన యాత్రలను నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. మంగళవారం పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులను ప్రత్యేక బస్సులలో నిజామాబాద్ జిల్లాలోని అలీ సాగర్, ఖిల్లా రామాలయం, నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది తదితర ప్రదేశాలను విద్యార్థులకు చూపించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. పురాతన కట్టడాలను, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

**- ఇంచార్జ్ డి ఎల్ పి ఓ**

**సూర్య- బిక్కనూర్**



రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇంచార్జ్ డిఎల్పిఓ ప్రసాద్ రావు సూచించారు. మంగళవారం మండలంలోని అంతంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఇంటి పన్నులు వసూలుకై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ గ్రామపంచా యతీ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సమ్మె జయప్రదం చేయండి

**సూర్య నవీపేట్**




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఈనెల 12న జరిగే సమ్మెలో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్ మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీవో నెంబర్ 51ని రద్దుచేసి, జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు, పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరినారు. కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సూచించినారు. జాతీయ గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగి ంచాలని, విత్తన సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, నూతన విద్యుత్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరినారు.

## వేసవికి కాలనికి నీటి ఎద్దడి రాకుండా చర్యలు

**-లింగంపేట్ఎం పీడీఓ నరేష్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో వేసవికి కాలనికి నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపడు తున్నట్లు ఎంపీడీఓ నరేష్ తెలిపారు .అయన మంగళవారం ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ రజనీకాంత్,గ్రిడ్ ఏఈ విష్ణు లతో కలిసి లింగంపేట్ మండలంలోని రాంపూర్,భవానిపేట్ గ్రామాల్లో పర్యటించి వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టినామన్నారు.వీటితోపాటు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందన్నారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ లు సంబంధిత కార్యదర్శులు ఉన్నారు.

## కందకుర్తి లిఫ్ట్ ద్వారా సాగునీటి విడుదల

**సూర్య రెంజల్**



రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోని ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కందకుర్తి లిఫ్ట్ ద్వారా సాగునీటినీ విడుదల చేశారు. మండలంలోని కందకుర్తి రైతుల కు సాగునీరు అందించేందుకై స్థానిక సర్పంచ్ గియాసోద్దీన్ స్థానిక ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించడంతో, స్పందించిన ఎమ్మెల్యే కందకుర్తి రైతుల సంక్షేమం కోసం లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో సాగునీటిని అధికారులు విడుదల చేశారు. సాగునీరు విడుదల చేయడంతో శివారు ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ శిక్షణ శిబిరానికి జిల్లా క్రీడాకారులు ఎంపిక

**సూర్య ఇందూర్**



ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి సీనియర్ అంతర్ జిల్లాల కబడ్డీ రాష్ట స్థాయి పోటీల్లో నిజాంబాద్ జిల్లా జట్టు ప్రతిభ కనబరిచి మూడవ స్థానం కైవసం చేసుకున్నది.ఈ సందర్భంగా గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టును ఎంపిక చేయడం జరగనుంది.జాతీయస్థాయి కబడ్డీ జట్టు ఎంపికలో భాగంగా శిక్షణ శిబిరానికి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరి చిన జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు సుశాంక్, శ్రీనాథ్ , అనిల్ ఎంపికయ్యారని కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య, కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు హైదరాబాదు లో జరగబోయే శిక్షణ శిబిరంలో పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య కార్యదర్శి గంగాధర్ రెడ్డి, కోశాధికారి సురేందర్, వైస్ ప్రెసిడెంట్ లు జాయిన్ సెక్రెటరీ లు ,కార్యవర్గ సభ్యులు సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించినారు.

## నేటి నుండి సీఎం కప్ పోటీలు ప్రారంభం

**- ఆర్ డి ఓ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ అనుమతితో గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీఎం కప్-2025 పేరుతొ క్రీడాకారులకు పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 4,5 తేదీలలో కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది.

నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

1. అథ్లెటిక్స్ ఇందిరాగాంధీ స్టేడియం , కామారెడ్డి 04.02.2026 09.00 AM వాలీబాల్

2. కబడ్డీ జెడ్పిహెచ్ఎస్ బాయ్స్, కామారెడ్డి 05.02.2026 09.00 AM ఖో ఖో కామారెడ్డి నియోజకవర్గ స్థాయి లో ఎంపిక చేసిన క్రీడాకారులను ఈ నెల 09 నుండి 12 వరకు జరిగే సీ.యం. కప్-2025 కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలకు పంపబడును అని రెవెన్యూ డివిజనల్ అధికారి, ఒక ప్రత్రిక పకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

## 12 వార్డ్ లో కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లోకి మారిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు నారడి నాగరాజు, రియాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాసర్ల స్వామి, పోలీస్ కృష్ణాజీ రావు మరియు పెద్దోళ్ల శశిధర్ రావు, నిట్టు లింగారావు, నీలం రాజలింగం, మునీరుద్దీన్, బాలస్వామి, దేవరి నరేష్, బాలకిషన్, తిమ్మక్పల్లి ప్రవీణ్, విశాల్, బాను, కే నరేష్, చిట్టకూరి రవి, మీసాల సత్యం, రాజ్ కుమార్ మీసాల నవీన్, నర్సింలు,పాల్గొన్నారు.

## పదో వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలో పదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం కళావతి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఈ సందర్భంగా వార్డులో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని మున్సిపల్ పరిధిలో అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతున్నారు. వారితో పాటు మహిళా ప్రతినిధులు డ్వాక్రా సంఘాల సభ్యులు వార్డు మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్ లో మొదలైన 3వ సెమిస్టర్ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బి టి ఎస్ వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పరిధిలోని సౌత్ క్యాంపస్ లో మంగళవారం 3 వ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పరీక్ష జరుగుతున్న గదులను ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ సందర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెండో సంవత్సరం విద్యార్థులకు 3వ సెమిస్టర్ పరీక్షలు నేటి నుండి 13వ తేదీ వరకు కొనసాగుతాయని చెప్పారు.మొత్తం 163 మంది విద్యార్థులకు గాను 161 మంది పరీక్షలకు హాజరయ్యారని, ఇద్దరు గైర్హాజరయ్యారని తెలిపారు.

## భవనాల నిర్మాణానికి తీర్మానం

**సూర్య మోపాల్**

సొంత భావనాలు లేని గ్రామ సమాఖ్యలకు కొత్తవి నిర్మించాలని మండల సమాఖ్య సమావేశంలో తీర్మానం చేశారు. మండల సమాఖ్య కార్యాలయం లో సీసీలు, వీవోఏ లతో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు డీఆర్డీవో మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ అంశాలపై చర్చించి అమలయ్యేందుకు తీర్మానం చేసారు. ఈ కార్యక్రమం లో సంధ్యారాణి, రాచయ్య, రాందాస్, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

# అక్కంపల్లిలో వివాదాస్పద స్థల పరిశీలన

**- జీపీ భవన నిర్మాణానికి ఇరు గ్రామాల ప్రజలకు అనుకూల స్థలాన్ని ఎంపిక చేస్తాం - ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థల విషయంలో అక్కంపల్లి, తాండూర్ కిచ్చన్నపేట గ్రామస్తుల మధ్య తలెత్తిన వివాదాస్పద స్థలాన్ని మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి పరిశీలించారు. అక్కంపల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 95/1 రెవెన్యూ స్థల విషయంలో రెండు గ్రామాల మధ్యన వివాదం తలెత్తింది. 95/1 సర్వేనెంబర్ లో ఉన్న రెవెన్యూ భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా తాము కబ్జాలో ఉన్నామని, దీంతో తమకు స్థల సర్టిఫికెట్లు ఇవ్వాలని తాండూర్ కిచ్చన్నపేట గ్రామస్తులు ఇటీవల తహశీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేశారు. అలాగే అక్కంపల్లి గ్రామస్తులు కూడా ఈ సర్వే నెంబరు 95/1 లో ఉన్న రెవెన్యూ భూమిలో నూతనంగా ఏర్పాటైన అక్కంపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. వినతి పత్రాలు అందజేయడమే కాకుండా ఇరు గ్రామాల ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి తరలివచ్చి రెవెన్యూ కార్యాలయం ముందు నిరసనలు, ఆందోళన చేపట్టారు. దీంతో రెండు గ్రామాల మధ్య పంచాయతీ భవన నిర్మాణ స్థల విషయంలో వివాదం తలెత్తింది. దీంతో వివాదాస్పదంగా ఉన్న ఈ స్థలాన్ని ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక ఇన్చార్జ్ తహశీల్దార్ రాజేశ్వర్, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇరు గ్రామస్తులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఇరు గ్రామాల ప్రజలతో ఆయన మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రెండు గ్రామాల ప్రజలందరికీ అనుకూలంగా ఉండే స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణం కోసం ఎంపిక చేసి కేటాయిస్తామని రెండు గ్రామాల ప్రజలకు ఆర్డీవో తెలిపారు. రెండు గ్రామాల ప్రజలు ఎలాంటి ఈర్ష ద్వేషాలకు, గొడవలకు పాల్పడోద్దని కలిసి మెలిసి శాంతియుతంగా ఉండాలని, సమస్యను త్వరలోనే పరిష్కరించి రెండు గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తామని ఆర్డీవో ప్రజలకు నచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి సర్పంచ్ వెంక గౌడ్, సర్పంచ్ శ్రీశైలం, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఇంచార్జి తహశీల్దార్ రాజేశ్వర్, ఆర్ ఐ మహమ్మద్ తదితరులున్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు

**సూర్య మోర్తాడ్**



మండలం పరిధిలోని దోన్ పాల్ గ్రామానికి చెందిన రైతు ముత్యాల రాకేష్ వ్యవసాయ క్షేత్రంలో ఫ్రీ యూనిక్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయిల్ పామ్ నిర్వహణ, తీసుకోవలసిన పద్ధతుల పై రైతులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం కంపెనీ యాజమాన్య ప్రతినిధులు రైతులనుద్దేశించి మాట్లాడారు. ఇప్పటి వరకు మోర్తాడ్ మండలం పరిధిలో 50 టన్నులకు పైగా ఆయిల్ పామ్ ' గెలలు ' కొనుగోలు చేసినట్లు తెలిపారు ఇట్టి డబ్బులు రైతుల ఖాతాల్లోకి పంపించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు సుమారు 20 వేల 500 రూపాయలు ధర పలుకుతుందని అన్నారు. ఇది సంతోషకరమైన విషయమని తెలిపారు. అందుకే గ్రామ తోటి రైతులు ఆయిల్ ఫామ్ సాగు వల్ల వస్తున్న లాభాలను గ్రహించాలన్నారు. రైతుకు ఉన్న భూమిలో ప్రతి రైతు కొంత భాగాన్ని కేటాయించి, ఆయిల్ పామ్ సాగు చేసుకునే విధంగా చూసుకోవాలన్నారు. అంతే కాకుండా ఆయిల్ పామ్ వేసిన రైతులు అంతర్ పంట వేసే ముందు భూమి దున్నుకునే విధానం, ఎరువు, మందులు, వేసే విధానంతో పాటు పంటకు నీరు అందించే పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారి రాజు, ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తరపున ఏరియా మేనేజర్ జి సాయికిరణ్, క్లస్టర్ అధికారులు చావన్, ప్రేమ్ సింగ్, నాగేంద్రబాబు తో పాటు రైతులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ బీఆరఎస్ అభ్యర్థులు వీరే

**సూర్య బోధన్**



మున్సిపాలిటీలో గెలుపు గుర్రాలకే బీఫాంలు ఇచ్చామని మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. ఈ మేరకు బోధన్ పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న నాయకులకు గౌరవం ఇవ్వని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజలకు ఏం గౌరవం ఇస్తారని మాజీ ఎమ్మెల్యే షకీల్ ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడే సుదర్శన్ రెడ్డికి ప్రజలపై ప్రేమ వస్తుందని నియోజకవర్గ ప్రజలపై ప్రేమ ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపాలని సవాల్ విసిరారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకే సీఎంకప్ పోటీలు..!

**– క్రీడాకారులను అభినందించిన ఆర్డిఓ, పార్థ సింహారెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాస్, సీఐ రాజారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**





చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆర్డీవో పార్థసింహారెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఎల్లారెడ్డి పట్టణంలో పోటీలను ప్రారంభించారు. సీఎం కఫ్ టోర్నమెంట్లో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు సీఎంకప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో పార్థసింహారెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. ఈ మేరకు సీఎంకప్ నియోజకవర్గస్థాయి క్రీడలను మంగళవారం ఎల్లారెడ్డి జీవదాన్ పాఠశాలలో ప్రారంభించారు. ముందుగా క్రీడాజ్యోతిని ఆవిష్కరించి. విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. సీఎం కఫ్ టోర్నమెంట్లో విద్యార్థులు ప్రతిభను వెలికి తీసేందుకు..నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి, తాడ్వాయి, సదాశివనగర్, రామారెడ్డి, రాజంపేట మండలాల జట్లు పాల్గొన్నాయని వక్తలు అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడలు దోహదపడుతాయని వివరించారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎంకప్ క్రీడా పోటీలు జరిగాయన్నారు. క్రీడలు యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మండల విద్యాధికారి లింగాపురం రాజులు, ఎంపీడీవో తాహీర బేగం ఎల్లారెడ్డి జీవధాన్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జోబేష్, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్, గిర్థవార్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి మండలంలోని ఆయా ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ ల ఉపసంహరణ

**- బరిలో ఉండనున్న 45 మంది అభ్యర్థులు**

**- స్వతంత్రులు 7 గురు**

**సూర్య ఎల్లారెడ్డి**



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం మూడు గంటలకు పూర్తయింది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ.... దీనిలో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపల్ లోని12 వార్డులకు నమోదైన 88 నామినేషన్ లలో 45 నామినేషన్లు ఆమోదం పొందాయని అన్నారు. వివిధ వార్డుల వారిగా 7 గురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా బుధవారం ఎల్లారెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో రిటర్నింగ్ అధికారులకు ,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ప్రవర్తనా నియమావళి అమలుపై సమగ్ర శిక్షణను నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ మహేష్ అన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

**సూర్య రెంజల్**



మండలంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలు కొనసాగినటువంటి పోటీలు ముగిసినట్లు ఎంపీడీవో కమలాకర్, తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల ప్రతిభను బయటకు తీసేందుకై సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీలలో గెలుపోటములు సహజంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు, మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఎస్సై చంద్రమోహన్, ఆయా పాఠశాల పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య నవీపేట్**



మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించి మొత్తం 94 మంది లబ్ధిదారులకు రూ. 9,410,9 04 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల సర్పంచ్ లు, మండల అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ వెంకటరమణ మాట్లాడు తూ. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల తల్లిదండ్రులకు ఒక వరం లాంటిదని తెలిపినారు. ఈ పథకాన్ని నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, డిప్యూటీ తాహసిల్దార్ రంజిత్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భగవాన్, మోస్రా సాయరెడ్డి, సంజీవ్ రెడ్డి, గోపాల్, వసంత్, సుజాత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

**సూర్య,భీమ్‌గల్**



తొమ్మిదో వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల రాజశ్రీ అన్నారు. మంగళవారం తొమ్మిదో వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజశ్రీ, లక్ష్మణ్ ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వార్డు ప్రజల సమస్యలు పరిష్కారం చేయడమే లక్ష్యం అన్నారు. రాజకీయ నాయకుడిగా, ప్రజల సమస్యలు తెలిసిన వారిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. వార్డు పరిధిలోని అన్ని కాలనీ ల్లో నెలకొన్న సమస్యలు క్లియర్ చేస్తానని పేర్కొన్నారు. మురికి కాలువల నిర్మాణం, వీది దీపాల ఏర్పాటు, సీసీ రోడ్స్, మురికి కాలువల నిర్మాణం చేయిస్తానని అన్నారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సహకారం తో తొమ్మిదో వార్డు లో సమస్యలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఉన్నారు.

## సెంట్రల్ ఆడిట్ బృందం తనిఖీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం లోని జలాల్పూర్ గ్రామాన్ని సెంట్రల్ ఆడిట్ బృందం సందర్శించారు, స్తానిక సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలకి సంబం ధించిన అభివృద్ధి పనులను పరిశీలించారు,సిమెంట్ రోడ్, డ్రైనేజ్,డంపింగ్ యార్డు,వాటర్ శానిటేషన్ మొదలగు పనులను తనిఖీ చేశారు,వారి వెంట ఎమ్ పీ ఓ గంగామోహన్,కరిబార్ వేణు, తదితరులు పాల్గొన్నారు,

